Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 224 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :224 | ఆదివారం 10 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా విభాగాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774



## మద్యం కేసులో జగన్ ఫ్యామిలీ

- వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో.. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు
- దాదాపు ఈ కేసులో 40 మంది వరకు నిందితులు ఉన్నారు. ఓ 12 మంది అరెస్టు
- ఈ కేసులో ఏ 5 నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన అరెస్టు ఇంతవరకు జరగలేదు. ఈ కేసులో తొలుత అరెస్ట్ అయ్యారు రాజ్ కసిరెడ్డి. అనంతరం వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పని చేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప రెస్ట్ అయ్యారు.

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో.. ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటయింది. దాదాపు ఈ కేసులో 40 మంది వరకు నిందితులు ఉన్నారు. ఓ 12 మంది అరెస్టు అయ్యారు. మరి కొంతమంది పరారీలో ఉన్నారు. ఈ కేసులో ఏ 5 నిందితుడిగా ఉన్నారు విజయసాయిరెడ్డి. ఆయన అరెస్టు ఇంతవరకు జరగలేదు. ఈ కేసులో తొలుత అరెస్ట్ అయ్యారు రాజ్ కసిరెడ్డి. అనంతరం వైసీపీ హయాంలో ముఖ్యమంత్రి కార్యాలయ అధికారిగా పని చేసిన ధనుంజయ రెడ్డి, జగన్ ఓ ఎస్ డి కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సన్నిహితుడు బాలాజీ గోవిందప్ప రెస్ట్ అయ్యారు. అటు తర్వాత మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అదుపులోకి తీసుకుంది సిట్. అక్కడకు కొద్ది రోజులకే రాజంపేట ఎంపీ మిధున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. దీంతో ఇక తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం నడిచింది. అయితే ఈ కుంభకోణంలో జగన్ కుటుంబ సభ్యులకు - మిగతా3లో







### ఈసీ కీలక నిర్ణయం.. ఆ పార్టీలకు ఝులక్

- దేశ ఎన్నికల వ్యవస్థ క్రమబద్దీకరణలో భాగంగా గుర్తింపు పొందని 334 రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం ఝులక్
- ఆ పార్టీలను రిజిస్టర్ పొలిటికల్ పార్టీల జాబితా నుంచి తొలగిస్తూ ఈసీ కీలక నిర్ణయం
- రాజకీయ పార్టీలకు వర్తించే ప్రయోజనాలేవీ వర్తించని స్పష్టం

## ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి



- అవకాశాలు కల్పిస్తే అధ్భుతాలు సృష్టిస్తారు
- ఆదివాసీలంటే గుర్తొచ్చేది సహజ నైపుణ్యం, సామర్థ్యం
- అదనంగా లక్ష ఎకరాల్లో కాఫీ ప్లాంటేషన్
- టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి
- గ్రామీణ ఆవాస్ యోజన కింద ఆదివాసీలకు 54 వేల ఇళ్లు నిర్మిస్తాం
- రూ.482 కోట్లతో 5 మల్టీస్పెషాలిటీ ఆస్పత్రులు
- రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, పాడేరు**

ఆదివాసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని గిరి పుత్రుల్లో మరింత చైతన్యం తీసుకురాగలిగితే అభివృద్ధికి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టగా దాన్ని తాను కొనసాగిస్తున్నానని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో స్థానిక గిరిజనులకే ఉద్యోగాలు కల్పించేందుకు గతంలో తాము జీవో నెంబర్ 3 తీసుకొస్తే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఆ జీవోలు రద్దయ్యాయని, రద్దైన జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాల్లో గిరిజనులకు మేలు చేస్తామన్నారు. అల్లూరి జిల్లా పాడేరు మండలం వంజంగిలో - మిగతా3లో



### వివేకా హత్య కేసు.. ఆ సమయంలో సీబీఐకి ఎందుకు అప్పగించలేదు?’

- అసలు వివేకా హత్య కేసు చంద్రబాబు హయాంలో జరిగింది
- కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైందని, మరి వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు
- శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ



### భారత రక్షణ రంగ ఉత్పత్తులు@ రూ.1.51 లక్షల కోట్లు

- గతేడాదితో పోలిస్తే 18శాతం వృద్ధి కనిపించగా.. ఐదేళ్లలోనే 90శాతం వృద్ధి నమోదైంది
- 2019-20లో రూ.79వేల కోట్లు విలువైన ఉత్పత్తులు నమోదు కాగా ఇప్పుడది 90శాతం పెరిగింది”



### తిరంగాయాత్రలు, మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు

- ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు
- బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ
- ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు

## గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తాం
- పాతపట్నంలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి మంత్రి వర్యుల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత - మిగతా3లో



## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

### మహిళలకు చీరలు పంపిణీ చేసిన కోటేశ్వరబాబు పండువలా రాఖీ పౌర్ణమి వేడుకలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 09:**
శ్రీకాళహస్తి అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రక్షాబంధన్ అని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ దేవరమిట్ట ప్రాంతానికి చెందిన పలువురు మహిళలకు రక్షాబంధన్ ను పురస్కరించుకుని చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షా బంధన్ తోబుట్టువులకు పవిత్రమైన పండుగ అని చెప్పారు. ప్రతి కష్టంలో సోదరులు తోడుంటారనే విశ్వాసానికి గుర్తుగా పేర్కొన్నారు. రాఖీ పండుగ శ్రావణ మాసంలో నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. సోదర, సోదరీమణుల మధ్య అనుబంధాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుందని తెలిపారు. రాఖీ అంటే అర్థం రక్షణ అని చెప్పారు. సోదరి తన సోదరుడికి రాఖీ కట్టి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఎల్లవేళలా అండగా, రక్షణగా ఉండాలని ఆకాంక్షించారు. అక్కా చెల్లెళ్లందరికీ ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు సోదరభావంతో మహిళలు కోటేశ్వరబాబుకు రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించారు. మొత్తంగా పండుగ వాతావరణంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాలాపాక్షి నవీన్, కేశవ, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో రాష్ట్ర ఎస్ఎస్ఏ ప్రాజెక్టు డైరెక్టరు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 09:**
శ్రీకాళహస్తిలో కొలువైన పార్వతీ సమేత పరమేశ్వరుని శనివారం సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. టీడీపీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లుచేశారు. అంతకు మునుపు ఆయన రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీ కార్యాలయంలో వితంతువులకు చీరలు స్వీట్ బాక్స్ పంపిణీ కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 09:**
జనసేనాని పవన్ కళ్యాణ్ రాఖీ పౌర్ణమి పండుగసందర్భంగా పిఠాపురంలో వెయ్యి మంది, వితంతు వులకు చీరలుపంపిణీ కార్యక్రమంస్ఫూర్తితో కుప్పం నియోజకవర్గం జనసేనపార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ నరేష్ చే25 మంది వితంతువులకు చీరలు, స్వీట్ బాక్స్ కుప్పం జనసేనపార్టీ కార్యాలయంలో పంపిణీచేయడం జరిగింది, రాఖీపౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ పేదలకు చేయూత అందించే గొప్ప మానవతావాది జనసేనపార్టీ అధి నేత రాష్ట్రఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడలలో నడవడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళలు నవనీత వరలక్ష్మి, దివ్య, కస్తూరీ, సరసమ్మ, నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.ద

## ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం వేడుకలు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 09:**



కుప్పం పట్టణం ఎన్జీవో హెూమ్ నందు శనివారంనాడు ఆదివాస సంఘం నాయకులు నిర్వహించిన ప్రపంచ ఆదివాసుల దినోత్సవం వేడుకలకు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు, కడసలహా మండలి సభ్యులు డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ చైర్మన్ సెల్వ రాజు, ముఖ్య అతిథులుగా విచ్చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదివాసుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టిసెల్ అధ్యక్షులు నాగభూషణం, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, ఎక్స్ ఎంపీటీసీ ఉమాపతి, మునిసిపల్ టిడిపి ట్రెజరర్ గిరిధర్ బాబు, వసంతమ్మ, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కీలపట్ల శ్రీధర్ స్వామిని సన్మానించిన సామాజిక సేవా కార్యకర్త

గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు09:



పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం కీలపట్ల గ్రామంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని గత ఏడుసంవత్సరాలుగా నిర్వహిస్తున్న శ్రీధర్ స్వామిని శనివారం రోజు నేషనల్ హ్యూమ న్ రైట్స్ నేషనల్ సెక్రటరీ సామాజిక సేవా కార్యకర్త మధు మోహన్రావునిత్యాన్నదాన సత్రంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. మధుమోహన్ రావుమాట్లాడుతూస్వామి వారి సేవలో తరిస్తున్న శ్రీధర్ స్వామి సేవలు విశేషమైనదని ఇటువంటి సేవా కార్య క్రమాలు చేసిన వారిని గుర్తించి సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని ఈ సందర్భంగా మధుమోహన్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌స్వామి మధు మోహన్రావు చంద్ర వేణు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పిల్లలను తప్పక చదివించాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్







**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 09:**
ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు చిత్తూరు డిఆర్డీఏ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, మేయర్ ఆముద, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ: ఎస్సీ, ఎస్టీ కాలనీల మౌలిక వసతుల కోసం రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నారు. గిరిజన పిల్లలను తప్పక పాఠశాలలకు పంపాలిబీ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి. వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి. గిరిజనులకు ఏ సమస్య ఉన్నా కలెక్టర్ కార్యాలయంలో స్వయంగా కలవవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. జిల్లాలో 60,000 గిరిజన జనాభా ఉందని, 600 నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల గుర్తింపు పూర్తయిందని తెలిపారు. ROFR చట్టం2006 ప్రకారం బంగారుపాళ్యం మండలం తుంబపాళ్యం గ్రామంలోని50 మంది గిరిజనులకు చెరువులలో చేపలవేట హక్కులు, సోమల మండల ముచ్చు కాలవలోని 22 యానాది కుటుంబాలకు 20 ఎకరాల భూస్వామ్య పత్రాలు అందజేశారు. జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి మాట్లాడుతూ, ఇళ్ల పట్టాల కోసం గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ గిరిజనుల విద్య మరియు సాంస్కృతిక పరిరక్షణ అవసరాన్ని ప్రస్తావించారు. మేయర్ ఆముద మాట్లాడుతూ, సీఎం నారా చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, నీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు సమస్యలు, గిరిజన భవనం, స్టడీ సెంటర్ నిర్మాణంపై డిమాండ్లు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యస్సీకార్పొరేషన్ ద్వారా ముగ్గురు లబ్ధిదారులకు రూ.2,20,292 విలువైన విద్యుద్దీకరణ సహాయం అందించారు.

# మట్టి ద్వారా సంక్రమించే పురుగులను నిర్మూలిద్దాం





**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగస్టు09:**
రేణిగుంట మండల వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆదేశాల మేరకు హెల్త్ సూపర్వై జర్ కామరాజు రేణిగుంట మంతలంలోని ఎలమండ్యం గ్రామసచివాలయం పరిధిలో గల మర్రిగుంట గ్రామ అంగన్వాడీకేంద్రంలో హాజరైన గర్భవతులు, బాలింతలు, ఇతర గ్రామస్తులు, నారాయణ జూనియర్ కళాశాలోని విద్యార్థులకు జాతీయనులి పురుగుల దినోత్సవం గురించి అవగాహన కల్పించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం 2025 యొక్క థీమ్ అయిన "మట్టి ద్వారా సంక్రమించే పురుగులను నిర్మూలించండి: పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టండి" అనే విషయాన్ని వివరిస్తూ ఇది1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరిచే ఒకేఒక్క ఆల్బెండజోల్ మాత్ర నమిలి మ్రింగించడం ద్వారా సాధ్యమని పేర్కొన్నారు. ఈరోజున, పిల్లలలో పురుగులను నిర్మూలించి వారి ఆరోగ్యాన్ని ఎలా మెరుగు పరచవచ్చో అవగాహన కల్పిస్తూ.... జాతీయ నులి పురుగుల దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి10, ఆగష్టు10న జరుపుకుంటారని, ఒక వేళ ఆరోజుసెలవు రోజైతే తరు వాతి రోజున జరుపుతారని, ఆగష్టు10 ఆదివారం కావడంతో 12వ తేదీ మంగళ వారం నాడు ఈ కార్యక్రమం జరుగుతున్నదని తెలిపారు. ప్రధానంగా 1-19 సం॥ల వయస్సు పిల్లలలో నులిపురుగుల సమస్యను తగ్గించడానికి ఉద్దేశించి ఈ కార్యక్రమం ద్వారా, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, విద్య, వారి జీవన నాణ్యతను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో జాతీయ నులి పురుగుల నివరణకై ఆల్బెండజోల్ మాత్రలు1-19 సం॥ల వయస్సుగల అందరి చేత మాత్రను నమిలి మ్రింగించే కార్యక్ర మం చేసి,నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడం,వారి పోషకా హార స్థితిని మరియు వారి రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం, వారి విద్య, జీవన నాణ్యతలను మెరుగు పరచడం ప్రధానమైన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. నులిపురు గుల వలన పిల్లలు తరచుగా అనారోగ్యంతో ఉంటారని, దీని వలన పాఠశాలకు హాజరు కావడం తగ్గుతుంది, అది వారి విద్యపై ప్రభావం పడుతుందని తెలిపారు. నులిపురుగుల నివారణతో పిల్లల భవిష్యత్తు ఆనందమయం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కామరాజు, ఎఎన్ఎంనళిని, రాఘవేంద్ర, ఆశాకార్య కర్త ఉష, నారాయణ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు కట్టించుకున్న సోదరులు




**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 09:**
అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు మధ్య ఆప్యాయత ఎన్నాళ్లైనా చెక్కు చెదర కుండా ఉండే బంధమే రక్షాబంధన్ కావున శనివారం రోజు వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి సర్పంచ్ శ్రీమతి బండిశశి ఆనంద రెడ్డి, పియాతి ప్రియమైన సోదరుడు బోడి రెడ్డి, రెడ్డివారి లక్ష్మినారాయణ రెడ్డికి రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టి ఆశీర్వదించడం జరిగింది.

## కన్యకా పరమేశ్వరికి ముక్కులు తీర్చుకున్న ఎమ్మెల్యే సతీమణి తనుజా రెడ్డి



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 09:**
అన్నమయ్యజిల్లా పీలేరు పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిపీలేరు నియోజకవర్గ శాసనసభ్యులునల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, సతీమణి నల్లారి తనుజారెడ్డి, సందర్శించారు. ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ సంఘం సభ్యులు శ్రీకన్యకాపరమేశ్వరి అమ్మవారి శేషవస్త్రాలు అందజేశారు. అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బలసా వేణుగోపాల్, కార్యదర్శి రేవూరి సుధీర్, కోశాధికారి బాల సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి రాజేష్, మహేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మూడో శ్రావణశనివారాలు పూజలు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు09:**
కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలంలోని రాళ్ళబూదుగురు గ్రామంలో కొండపై వెలసి ఉన్న కలియుగ వెంకన్నస్వామికి మూడవ శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారిని విశేషంగా అలంకరించి ధూప దీప నైవేద్యములతో ఆలయ అర్చ కుడు గోపీనాథ్ బటర్ పూజ లు నిర్వహించారు .స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తాదులు ఆలయంలో గోవింద నామస్మ రణ తో మార్మోగింది, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్య క్రమంలో రాళ్ళబుదుగురు గ్రామస్తులు మరియు మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తాదులో అధికసంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవంవేడుకలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 09:**
అన్నమయ్యజిల్లా పీలేరు గిరిజన యానాది సేవా సంఘం, ఏ.పి ఆదివాసి ఎరుకల సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచఆదివాసిదినోత్సవం" సందర్భంగా స్థానిక బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన,ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ"ప్రపంచ ఆదివాసిదినోత్సవం మన గిరిజనుల చరిత్ర, సంప్రదాయాలను గుర్తు చేసే రోజు. మనపూర్వీకులు అడవులు, నదులు, పర్వతాలతో కలిసిజీవించారు. ప్రకృతి పరిరక్షణలో, పర్యావరణ సమతు ల్యంలో గిరిజనుల పాత్ర అపారమైనదన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డం శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఏ.పి ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు శ్రీనివాసవర్మ, జిల్లా నాయకుడు కిల్లా విజయ్ కుమార్, యానాది మహానాడు రాష్ట్ర మహి ళా అధ్యక్షురాలు సావిత్రమ్మ, గిరిజన నాయకులు క్రాంతికుమార్, నారాయణమ్మ, టేకుమందరెడ్డప్ప, చుక్కలపాటి ఆదినారాయణ,కంబాల ఈశ్వరయ్య, మర్రిపాటిలోకేష్, పెద్దబ్బ, కుప్పం రాజేష్, తుపాకుల చంద్రయ్య, గిరిజన గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదీప్, ఏఎన్ఎం అరుణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవముగా చౌడేపల్లిలో శ్రావణాల పౌర్ణమి

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 09:**



చౌడేపల్లి బజారువీధిలో కన్యకా పరమేశ్వరి దేవస్థానములో శ్రావణాల పౌర్ణమి సందర్భంగా ఆర్యవైశ్యులు సామూహికముగా యజ్ఞోపవీత ధారణకార్యక్రమం నిర్వహించారు. ప్రతిసంవత్స రము శ్రావణ మాసంలో నిర్వహిస్తారు. శనివారం రోజు చాలా ముఖ్యమైన పర్వదినము 150 సంవత్సరంలకు ఒక్కసారిశ్రావణ మాసంలో శ్రవణా నక్షత్రం శనివారం వస్తుంది. ఈ కార్యక్ర మం సరస సురేష్ దీక్షతులు ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమమునకు దిండుకుర్తి సురేష్ ఫ్యామిలీ వారు ప్రసాద వినియోగము యజ్ఞోపవీతాలు వితరణ చేశారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# గిరిజనలు అభివృద్ధి చెందితే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

నందమూరి తారక రామారావు గారు 1982లో గిరిజనుల అభ్యున్నతి కోసం ఐటీడీఏ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. అప్పటి నుంచి గిరిజనులకు విద్య, వైద్య, మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రధాన్యత ఇచ్చారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏడాదిలో రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు రూ. 1000 కోట్ల రూపాయాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే రూ. 230 కోట్ల రూపాయలు తాగునీరు సౌకర్యం కోసం నిధులు మంజూరు చేశామని అన్నారు. చిన్న తరహ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నటు తెలిపారు.వాటితో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గిరిజన యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు, ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ కేంద్ర ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకు వెలుతున్నామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీలన్ని అమలు చేశామని,తల్లికివందనం,అన్నదాత సుఖీభవ, మహిళలకు గ్యాస్‌సిలెండర్,పింఛన్లు పెంపు, అమలు చేశామని అన్నారు. ఈ నెల 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఒక్క పింఛన్లుకు రూ.32వేల కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. గిరిజన గ్రామాలకు ఇప్పటికే 200 యూనిట్లు విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రానున్న రెండు




సంవత్సరాల్లో అన్ని గిరిజన గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఫోన్లు సిగ్నల్ వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఇప్పటికే రూ.4 కోట్లతో బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉపాధి అవకాశాలు పొందేందుకు 2014-2019 సంవత్సరంలో రుణాలు మంజూరు చేశామని గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని విమర్శించారు.

కార్యక్రమంలో శాసన సభ్యులు బి.రమణమూర్తి, మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ ఆర్డీవో కృష్ణమూర్తి,ఆదివాసీ సంఘ ప్రతినిధులు, పాల్గొన్నారు.

గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారు

గత ప్రభుత్వం జిల్లాల విభజన అస్తవ్యస్తంగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు, గిరిజన గ్రామాల్లో ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేవదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేశారని అన్నారు. రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేశారని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ఎంతమంది ఉన్నా అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరి మాత్రమే ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్లలో ఇటు వంటి కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక మళ్లి ప్రారంభించామని అన్నారు. జిల్లా విభజనలో మన్యంకు వెళ్లిన ఐటీడీఏను కొత్తగా మెలియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

# ఆదివాసీల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

శనివారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. వంజంగిలో వనదేవత మోదకొండమ్మ ఆలయాన్ని ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అనంతరం గ్రామ సమీపంలో కాఫీ తోటలను పరిశీలించి, గిరిజన సంప్రదాయ వేడుకలను తిలకించారు. ఆదివాసీ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. టూరిజం అభివృద్ధిపై తీసుకుంటున్న చర్యలు, ప్రాజెక్టుల వివరాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**గిరిపుత్రుల మధ్య ఉండటం సంతోషాన్నిస్తోంది**

'ఈ రోజు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. అంతర్జాతీయ గిరిజన దినోత్సవం%ొ%అన్నా చెల్లెళ్ల అనుబంధం చాటే రాఖీ పండుగ. ఇలాంటి పవిత్రమైన రోజున పాడేరులో ఇలా గిరిపుత్రులు మధ్యలో ఉండటం నాకు సంతోషాన్నిస్తోంది. పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో కష్టపడుతున్నాను. గతంలో పాడేరు రావాలనుకున్నా వాతావరణం అనుకూలించక రాలేకపోయాను. ఏజెన్సీ అంటే దేవుడు సృష్టించిన అద్భుతం. ఇక్కడికి వస్తున్న సమయంలో కొండలు, పచ్చటి వాతావరణం చూశాను. మళ్లీ జన్మ ఉంటే ఇక్కడ పుట్టాలని ఉంది. విత్తన పండుగలు, సంక్రాంతి వరకూ ఎంతో పవిత్రంగా జరుపుకుంటారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు వచ్చాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు... దాన్ని నేను కొనసాగిస్తున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ఉచితంగా సోలార్ రూఫ్‌టాప్**

'గిరిజనుల సంక్షేమంతో పాటు ఆ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. గతంలో ఐఏఎస్ అధికారులను ప్రాజెక్ట్ ఆఫీసర్లుగా నియమించి ఐటీడీఏలను బలోపేతం చేశాం. రాష్ట్రంలో ఎస్టీలు 28.32 లక్షలు కాగా అందులో సుమారు 8.41 లక్షలు గిరిజన కుటుంబాలు ఉన్నాయి. 3,77,051 మంది గిరిజనులకు ప్రతినెలా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్నాం. పక్క రాష్ట్రాలు చత్తీస్గఢ్, ఒడిశాలో ఎంత పెన్షన్ ఇస్తున్నారో ఒకసారి గమనించండి. గిరిజనులకు పింఛన్ల కోసమే ఏడాదికి రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తున్నాం... ఇదీ గిరిజనుల సంక్షేమంపై మా చిత్తశుద్ధి. 4.82 లక్షల గిరిజనుల గృహాలకు నెలకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తున్నాం. త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ఉచితంగా ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుడతాం' అని సీఎం హామీ ఇచ్చారు.

**మట్టిలో మాణిక్యాలు గిరి పుత్రులు**

'మన గిరిజన బిడ్డలు మట్టిలో మాణిక్యాలు. అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని నమ్మాను. తల్లికి వందనం పథకం ద్వారా 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న 4,86,803 మంది గిరిజన విద్యార్థులకు రూ.642 కోట్లు తల్లుల ఖాతాలో వేశాం. ఏజెన్సీ పరిధిలోని స్కూళ్లు, కాలేజీల్లో చదువుతున్న 1,76,796 మంది గిరిజన విద్యార్థులు కోసం ఏడాదికి రూ.1,337 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గిరిజన యువత కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళల తయారీ, ఈ-కామర్స్ విక్రయాలపై శిక్షణ ఇస్తున్నాం. నిన్ననే విద్యాశాఖ మంత్రి 373 నూతన భవనాల నిర్మాణానికి రూ.45 కోట్లు విడుదల చేశారు' అని సీఎం చంద్రబాబు వివరించారు.

**గిరిజన ప్రాంతాల్లో మల్టీ స్పెషాల్టీ ఆస్పత్రులు**

'ఆదివాసీల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది. గిరిజన గ్రామాల్లో వైద్యానికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. 1,487 మంది సికిల్ సెల్ రోగులకు నెలకు రూ.10,000 పింఛన్ ఇస్తున్నాం. గర్భిణీలకు పోషకాహార ప్యాకేజీలు, రవాణా సదుపాయం అందిస్తున్నాం. డోలీ మోతలు లేకుండా 76 బర్త్ వెయిటింగ్ హాల్స్ బలోపేతం చేశాం. 35 కొత్త భవనాలు నిర్మాణంలో ఉండగా 15 మరమ్మతులు చేస్తున్నాం. 122 ఫీడర్ అంబులెన్సులు ఏర్పాటు చేశాం. రూ.482 కోట్లతో గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**అరకు కాఫీ అంటే ఒక బ్రాండ్**

'అరకు కాఫీ ప్రపంచవ్యాప్తం కావాలి. అరకు కాఫీ నేను ప్రమోట్ చేసిన బ్రాండ్. ప్యారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేశాం. పాడేరు ఏజెన్సీలోని 11 మండలాల్లో 2.58 లక్షల ఎకరాల్లో కాఫీ సాగు అవుతోంది. దీనిపై 2.46 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు. మరో లక్ష ఎకరాల్లో కొత్తగా కాఫీ తోటలు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. అలాగే 1.80 లక్షల ఎకరాల్లో చెర్రీ సాగు చేసి 90,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధిస్తున్నారు. మన గిరిజన రైతన్నలు మామిడి, సపోటా, జీడిపప్పు, పనస, నేరేడు, నిమ్మ, సీతాఫలమే కాదు కుంకుమవంటి పంటలు సాగుచేసి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఒకప్పుడు ఏజెన్సీ అంటే గంజాయి ప్రాంతమని చెడుగా భావించేవారు. గత ప్రభుత్వం స్వచ్ఛమైన ఏజెన్సీలను కలుషితం చేసింది. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక ఏజెన్సీలోనే కాదు రాష్ట్రంలో ఎక్కడా గంజాయి మాట వినపడటంలేదు' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

**రోడ్ల నిర్మాణంతో గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం**

'ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లు నిర్మించి గిరిజనుల ఇక్కట్లు తీరుస్తాం. నేషనల్ హైవే సంస్థ ఆధ్వర్యంలో ఏడాదిలో రూ.200 కోట్లతో 203 గిరిజన గ్రామాలకు 269 కి.మీ. మేర బీటీ రోడ్లు వేశాం. ప్రస్తుతం గిరిజన జిల్లాల మీదుగా 515 కి.మీ. పొడవున రూ.8,570 కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. వీటిలో పాడేరు%-%గొండిగూడ, కొయ్యూరు%-%చాప్రతిపాలెం, చింతపల్లి, రంపచోడవరం%-%కొయ్యూరు %చీఎ-516జు% విస్తరణ పనులు, రాయపూర్%-%విశాఖపట్నం సెక్షన్ %చీఎ-130జణ%, భద్రాచలం%-%కుంట%చీఎ-%30 సెక్షన్, లంబసింగి%-%పాడేరు, చింతూరు%-%మోటు సెక్షన్లు, పాడేరు బైపాస్, కొత్త ఫ్లై ఓవర్లు ఉన్నాయి' అని సీఎం తెలిపారు.

**విజయవాడ, తిరుపతి, విశాఖలో స్టడీ సర్కిళ్లు**

'పోటీ పరీక్షలకు ఎస్టీ విద్యార్థులను సిద్ధం చేయడానికి రూ.4.5 కోట్లు ఖర్చు చేస్తున్నాం. విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.150 కోట్లతో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు వసతి గృహాలుగా మార్చుతున్నాం. రూ.64 కోట్ల వ్యయంతో ఐటీడీ పాడేరులో 418 పాఠశాల భవనాల నిర్మాణాలు చేపట్టాం. పాడేరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ఆస్పత్రి నిర్మాణం చేపట్టాం. ఐటీడీఏ రంపచోడవరంలోని వై రామవరం మండలాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం 2 మండలాలుగా విభజించాలని నిర్ణయం తీసుకున్నాం. వీటితో పాటు రూ.50 కోట్లతో సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్‌పురం, శ్రీశైలం ఐటీడీఏ పరిధిలో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నాం. త్వరలోనే వీటిని పూర్తి చేసి గిరిజనులకు అందుబాటులోకి తెస్తాం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఎన్ని ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ హామీల అమలు**

'ఆర్థిక సమస్యలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. మా గిరిజన ఆడబిడ్డలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఏజెన్సీలో 7 క్యాంటీన్ల ద్వారా భోజనం అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ నెలాఖరున మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియమాకం భర్తీచేస్తాం. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదుర్చుకున్నాం. ఈ పెట్టుబడుల ద్వారా 9 లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి రూ.లక్ష ఆదాయం వచ్చేలా చేస్తాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

**గిరిజన యూనివర్సిటీని పూర్తి చేస్తాం**

1483 గిరిజన హ్యాబిటేషన్లకు రూ.2,850 కోట్ల వ్యయంతో గ్రామీణ సడక్ యోజన కింద ప్రతి ఊరికి రోడ్డు వేస్తాం. రూ.1938 కోట్ల వ్యయంతో ఐటీడీఏలో గిరిజనుల ఆదాయం పెంచే మార్గాలు చూపిస్తాం. రూ.8575 కోట్లో వ్యయంతో 515 కిలోమీటర్ల రహదారులు పూర్తి చేస్తాం. రూ.19,411 కోట్లతో 472 కిలోమీటర్లు అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు వేస్తాం. ఎకో టూరిజం కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తాం. విజయనగరం జిల్లా కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ పనులు జరుగుతున్నాయి. విజయనగరం జిల్లాలో 519 ఎకరాల్లో ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం త్వరిగతగతిన పూర్తిచేస్తాం.' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

**టూరిజం క్లస్టర్లుగా అరకు, లంబసింగి, మారేడుమిల్లి**

అరకు, లంబసింగి, మారేడుమిల్లి ప్రాంతాలను టూరిజం క్లస్టర్లుగా తయారుచేస్తాం. రాబోయే రోజుల్లో స్థానికంగా 1000 వరకూ హోమ్ స్టేలు ఏర్పాటు చేసుకునేలా ఆర్థిక సాయం చేస్తాం. పాడేరులో మోదకొండమ్మ ఆలయం అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నాం. స్థానికంగా మహిళా శిశు సంక్షేమం కింద 96 అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తాం. విశాఖ జిల్లాలో గిరిజనులందరికీ గ్రామీణ ఆవాజ్ యోజన కింద 54 వేల ఇళ్లు మంజూరు చేస్తాం. బాబాయిని చంపి నెపం నాపై వేద్దామని కుట్ర చేసిన వారి ఆటలు ఇక సాగనివ్వను. వారి ముసుగులు తొలగించి మీకు రక్షణ కల్పిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## వివేకా హత్య కేసు..
## ఆ సమయంలో సీబీఐకి ఎందుకు అప్పగించలేదు?'

**విశాఖ.** వైఎస్ వివేకానంద హత్య కేసుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ధ్వజమెత్తారు. వివేకానంద హత్య కేసులో లేనిపోని ఆరోపణలు చేసే బదులు.. ఆ కేసును సీబీఐతో విచారణ చేయించడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారని బొత్స నిలదీశారు. అసలు వివేకా హత్య కేసు చంద్రబాబు హయాంలో జరిగిందని, మరి ఆ సమయంలో ఎందుకు సీబీఐకి అప్పగించలేదన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఆ కేసును సీబీఐకి అప్పగించిన విషయాన్ని ఈ సందర్భంగా బొత్స గుర్తు చేశారు. మరి ఇప్పుడు కూడా చంద్రబాబు ప్రభుత్వం ఆ కేసును ఎందుకు సీబీఐకి అప్పగించడం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలైందని, మరి వివేకా హత్య కేసును సీబీఐకి అప్పగించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. ఈరోజు(శనివారం, ఆగస్టు 9) విశాఖ నుంచి మాట్లాడిన బొత్స.. వివేకా హత్య కేసులో ఆధారాలుంటే బయటపెట్టొచ్చు కదా అని బాబును సూటిగా ప్రశ్నించారు. '14 నెలలు నుంచి చంద్రబాబు ఏమి చేస్తున్నారు. సిగ్గు లేకుండా చంద్రబాబు మాట్లాడుతున్నారు. ఎన్నికలు కోసమే వివేకానంద హత్య గురించి మాట్లాడుతున్నారు. వచ్చే నాలుగు ఏళ్ళు ఇదే అంశం చంద్రబాబు మాట్లాడుతారు' అంటూ మండిపడ్డారు.

## తిరంగాయాత్రలు,
## మౌన ర్యాలీలతో స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ :** రేపటి నుంచి ఏపీవ్యాప్తంగా తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. శనివారం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలతో పీవీఎన్ మాధవ్ ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు. ఆగస్టు 14వ తేదీ నుంచి దేశ విభజన గాయాన్ని పురస్కరించుకుని మౌన ప్రదర్శనలు చేపడుతున్నట్లు వెల్లడించారు. రేపటి నుంచి మండల, జిల్లా స్థాయిలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఆజాదికా అమృత మహోత్సవం నుంచి బీజేపీ పరంగా ప్రతి సంవత్సరం తిరంగాయాత్రలు నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. రేపటి నుంచి 14వ తేదీ వరకు తిరంగాయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు. తిరంగాయాత్రలు నిర్వహిస్తూ స్థానికంగా స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాల వద్దకు వెళ్లి అక్కడ స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించాలని దిశానిర్దేశం చేశారు పీవీఎన్ మాధవ్ . వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలను పరామర్శించి, అంజలి ఘటించాలని సూచించారు. ఆగస్టు 14వ తేదీ దేశ విభజన జరిగిన రోజును.. ఒక కాళరాత్రిగా జాతీయ వాదులం అందరం భావిస్తామని చెప్పుకొచ్చారు. అందువల్ల ఆ రోజు జిల్లా స్థాయిలో విభజన సమయంలో ఏర్పడిన పరిస్థితులపై ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఈనెల(ఆగస్టు) 14వ తేదీ సాయంత్రం క్యాండిల్ లేదా కాగడాలను చేత బూని మౌన ర్యాలీలు నిర్వహించి ర్యాలీ అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడాలని సూచించారు పీవీఎన్ మాధవ్. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జాతీయ జెండాను బీజేపీ శ్రేణులు తమ ఇళ్లపై కుటుంబ సభ్యులతో కలసి పతాక ఆవిష్కరణలు చేసి సెల్ఫీ తీసుకోవాలని సూచించారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో, బహిరంగ ప్రదేశాల్లో పతాక ఆవిష్కరణలకు స్థానికులను భాగస్వామ్యం చేసి ఒక పండుగ వాతావరణంలో ఆగస్టు 15 వేడుకలు నిర్వహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

## మద్యం కేసులో జగన్ ఫ్యామిలీ

-మొదటిపేజీ తరువాయి

సైతం ప్రముఖంగా వినిపించాయి.తొలి ఛార్జ్ షీట్లో జగన్మోహన్ రెడ్డి పేరు ప్రస్తావనకు తరచూ వచ్చింది. దీంతో అంతిమ లబ్ధిదారుడు ఆయనేనన్న టాక్ వినిపించింది. జగన్ అరెస్టు జరుగుతుందని కూడా ప్రచారం జరిగింది. అయితే ఇది రాజకీయ కక్షపూరిత కేసుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానించింది. ఈ కేసు నిలబడదని కూడా చెప్పుకొచ్చింది. కానీ ప్రత్యేక దర్యాప్తు బృందం లోతైన విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో లిక్కర్ కుంభకోణంలో ఉన్న నిందితులకు సంబంధించిన చిత్రాలు, వీడియోలు సోషల్ మీడియాలో దర్శనం ఇచ్చాయి. ఈ కేసులో నిందితుడిగా ఉన్న వెంకటేష్ నాయుడు డబ్బుల నోట్ల కట్టలు లెక్కబెడుతూ కనిపించిన వీడియో ఒకటి బయటకు వచ్చింది. మరోవైపు చార్టెడ్ ఫ్లైట్లో ప్రముఖ హీరోయిన్ తో ఉన్న సెల్ఫీ కూడా హల్చల్ చేసింది. ప్రత్యేక విమానంలో డబ్బుల నోట్ల కట్టలు తరలిస్తున్న ఫోటోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇవన్నీ మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొమ్ము అని.. తాడేపల్లి ప్యాలెస్ కు తరలించే ప్రయత్నంలో భాగంగా చిక్కిన ఫోటోలేనని టిడిపి కూటమి ఆరోపిస్తోంది. అయితే సిట్ చేతికి ఇలాంటి ఫోటోలు, వీడియోలు చాలా చిక్కినట్లు ప్రచారం నడుస్తోంది.అయితే ఈ లిక్కర్ కుంభకోణంలో ప్రధాన నిందితులంతా జగన్మోహన్ రెడ్డికి బంధువులేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో కీలక సూత్రధారి రాజ్ కసిరెడ్డి అని అందరికీ తెలిసిన విషయమే. అయితే ఆయన జగన్మోహన్ రెడ్డికి సమీప బంధువు అని టిడిపి సీనియర్ నేత ఆనం వెంకట రమణారెడ్డి వెల్లడించారు. 2019 ఎన్నికలకు ముందు రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా చేరిన మరుక్షణం ఆయన జగన్మోహన్ రెడ్డి కోటరీలో చేరిపోయారు. మద్యం కంపెనీలు నిర్వహించే రాజ్ కసిరెడ్డికి జగన్ ఈమద్య కుంభకోణం బాధ్యతలు అప్పగించినట్లు వెంకట రమణారెడ్డి ఆరోపించారు. అయితే రాజ్ కసిరెడ్డి ఎవరో కాదని.. వైయస్ సుజాత రెడ్డి స్వయానా అల్లుడని సంచలన ప్రకటన చేశారు ఆనం. స్వయానా మేనత్త అల్లుడు కావడం, మద్యం వ్యాపారంలో అనుభవం ఉండడంతోనే జగన్ తన కోటరీలోకి రాజ్ కసిరెడ్డిని తీసుకొచ్చారని టిడిపి నేత తాజాగా ఆరోపించారు. తద్వారా ఈమద్యం కుంభకోణంలో వైయస్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని ఆరోపిస్తోంది తెలుగుదేశం పార్టీ.వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని మార్చారు. ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలు నడిపింది. ఈ తరుణంలో మద్యం తయారు చేసే కంపెనీలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. డిష్టలరీలను సైతం తమ చెప్పు చేతల్లోకి తెచ్చుకొని.. భారీగా కమిషన్లు దండుకున్నారని తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే అనుమానం వ్యక్తం చేసింది. అందుకే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. దాదాపు 18 వేల కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని.. 3500 కోట్ల రూపాయలు వైసీపీ నేతలు కొల్లగొట్టారని సీట్ తేల్చింది. అయితే ఈ మొత్తం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు జగన్ అన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే మద్యం కుంభకోణమే అన్నదే జరగలేదని వైసిపి ఆరోపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డికి రాజ్ కసిరెడ్డి సమీప బంధువు అని తేలడం మాత్రం కొత్త మలుపు తిరిగినట్లు అయింది. ఈ అంశాన్ని టిడిపి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికైతే మద్యం మకిలి జగన్ కుటుంబానికి అంటిందన్నమాట. చూడాలి మరి ఏం జరుగుతుందో..?

# రొయ్యల సాగుకు అమెరికా షాక్

**ఏలూరు :** అమెరికా రొయ్యల దిగుమతులపై అదనంగా 25% సుంకం విధించడంతో భారతదేశంలోని ఆక్వా రైతులకు, వ్యాపారులకు భారీ దెబ్బ తగిలింది. ఈ కొత్త సుంకాల వల్ల దేశంలో రొయ్యల సాగు రంగం భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన నెలకొంది. మన రొయ్యల ధరలు పెరిగితే, ఈక్వెడార్ లాంటి దేశాలు ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే భారత్ ఎలాంటి చర్యలు తీసుకోవాలి?ఇప్పటికే మన దేశ రొయ్యల ఎగుమతులపై అమెరికా 8% వరకు యాంటీ-డంపింగ్, కౌంటర్‌వైలింగ్ సుంకాలను విధిస్తోంది. ఇప్పుడు కొత్తగా విధించిన 25% సుంకం కలవడంతో మొత్తం పన్ను భారం 33%కి పెరిగింది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న ఈ టారిఫ్‌లను ప్రకటించడానికి ముందు ఈ సుంకం కేవలం 7.5% మాత్రమే ఉండేది.2011 నుంచి 2023 వరకు, భారత రొయ్యల సాగు రంగం ఏటా సగటున 18% వృద్ధిని నమోదు చేసింది. ఈ అద్భుతమైన వృద్ధికి ప్రధాన కారణం ఎగుమతులే. ముఖ్యంగా అమెరికా నుంచి ఉన్న అధిక డిమాండ్ ఈ వృద్ధికి కీలక పాత్ర పోషించింది.2023-24లో భారతదేశం అమెరికాకు ఫ2.5 బిలియన్ల విలువైన రొయ్యలను ఎగుమతి చేసింది. ఇది అమెరికా మొత్తం రొయ్యల దిగుమతుల్లో దాదాపు 38% వాటా. ఈక్వెడార్ (21%), ఇండోనేషియా (17%), వియత్నాం (11%) మన తర్వాత స్థానాల్లో ఉన్నాయి.అయితే, ఇప్పుడు పోటీ తీవ్రంగా మారింది. ఈక్వెడార్ ప్రస్తుతం 18% సుంకాన్ని మాత్రమే ఎదుర్కొంటోంది. ఇండోనేషియాకు 35% నుంచి 25.3%కి, వియత్నాంకు 46% నుంచి 20%కి సుంకాలు తగ్గాయి.భారత్‌కు మాత్రం సుంకం 33%కి చేరడంతో, మన అతిపెద్ద పోటీదారు అయిన ఈక్వెడార్‌తో పోలిస్తే 14-15 శాతం ప్రతికూలత ఏర్పడింది. ఈ భారీ సుంకాల అంతరం అమెరికా మార్కెట్‌లో మన పోటీతత్వాన్ని, వాటాను తగ్గించే ప్రమాదం ఉంది. దీనివల్ల మన ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ కంపెనీలు, రైతులపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.ఈ సుంకాల పెంపుకు ముందే భారత దేశంలో రొయ్యల రైతులు అధిక ఉత్పత్తి ఖర్చులతో సతమతమవుతున్నారు. మొత్తం ఉత్పత్తి ఖర్చులో 60% వరకు రొయ్యల మేతకే పోతుంది. గత మూడేళ్లలో మేత ధరలు 25-30% పెరిగాయి. దీనికి కారణం చేపల పిండి, సోయాబీన్ వంటి మేత పదార్థాల ధరలు పెరగడం, రూపాయి విలువ తగ్గడం.తెల్ల రొయ్య సాగు చేసే చిన్న, మధ్య తరగతి రైతులకు సగటు ఉత్పత్తి ఖర్చు కిలోకు ?280- ?300కి చేరింది. అయితే, కిలో సగటు అమ్మకపు ధర ?340 నుంచి ?360 మధ్య ఉంది. దీంతో లాభాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఒకవేళ అమ్మకపు ధర ?280 కన్నా తగ్గితే, చాలా మంది రైతులు నష్టాల్లో కూరుకుపోతారు.ప్రస్తుతం పండుగల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఎగుమతి కోసం స్టాక్ చేస్తున్న నేపథ్యంలో, భారత ఎగుమతిదారులు ఈ అదనపు సుంకాల భారాన్ని భరించాల్సి రావచ్చు. ఇది వారి లాభాలను మరింత తగ్గిస్తుంది. చివరికి ఈ ప్రభావం తక్కువ లాభాలతో పనిచేస్తున్న రైతులపై పడుతుంది.ఈ సంక్షోభం దేశంలో రొయ్యల సాగుకు కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది. మన రాష్ట్రం దేశంలో మొత్తం రొయ్యల ఉత్పత్తిలో 82% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది.

## వేణుగోపాల స్వామి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు09:** శ్రావణమాసం శనివారం శ్రవణ నక్షత్రం మూడు ఒకేసారి రావడంతో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు జరిగాయి, శనివారం ఇలాంటి విశేషం జరగడం 150 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే శనివారం శ్రావణ మాసం శ్రవణ నక్షత్రం స్వామివారికి ఇష్టమైన రోజుగా వేద పండితులు అంటున్నారు. దీంతో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి ఆలయప్రధాన అర్చకుడు వశిష్టాచార్యుల ఆధ్వర్యంలో ఉదయాన్నే అభిషేకాలు అలంకరణలు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంక రించారు. ఈ ప్రాంతం నుంచి కాకుండా చుట్టుపక్కల గురించి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి ముడుపులు చెల్లించుకున్నారు. అధికసంఖ్యలో వచ్చినభక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## కడుపు నొప్పితో విద్యార్థిని మృతి



**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు09:** చౌడేపల్లిమండలం దుర్గసముద్రం పంచాయతీ కేతన పల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకున్నది అమాస బాలసుబ్రమణ్యం, గంగులమ్మల కుమార్తె రెడ్డీశ్వరి, (15)కి విపరీత మైన కడుపు నొప్పి రావడంతో శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి రావడం జరిగింది కడుపు నొప్పి తీవ్ర రూపం దాల్చడంతో మెరుగైన వైద్యం కోసం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోగా చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందినది మృతురాలు చారాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నది. మృతురాలు తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ఉన్న ఒక్క కుమార్తె చనిపోయింది, తమకు ఇంక ఎవరు దిక్కు తమ కుమార్తె బాగా చదువుకుని మమ్మల్ని వృద్ధాప్యంలో ఆదుకుంటుంది అని ఎన్నో ఆశలు పెట్టుకుని చనిపోవడం, చాలా బాధాకరంగా ఉంది అని కన్నీరు మున్నీరై విలపించారు. గ్రామస్తులు బంధువులు తోటి విద్యార్థులు మాట్లాడుతూ రెడ్డిశ్వరి చాలా బాగా చదువుకునేది ఇంతలోనే చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని విలపించారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఉన్న ఒక్క కుమార్తె చనిపోయింది వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకున్నారు.

## బోయకొండపై ఘనంగా చండీ హోమం

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు09:**



శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంపై శనివారం పౌర్ణమి సందర్భంగా చండీ హోమాన్ని సాంప్రదాయ పద్ధంగా నిర్వహించారు. ఉదయాన్నే ఉత్సవమూర్తి ముందు వేద పండి తుల ఆధ్వర్యంలో భార్యాభర్తల సమక్షం నందు చండీహోమాన్ని నిర్వహించారు. పాకాల న్యాయమూర్తి పూర్ణిమ దేవి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉప కమిషనర్ ఈవో ఏకాంబరం న్యాయమూర్తి పూర్ణిమ దేవిదంపతులను మర్యాదపూర్వకంగా ఆహ్వానిం చి అమ్మ వారి దర్శనానంతరం చండీ హోమంలో భాగస్వాములుగా చేసి వారికి పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అర్చక అధికార సిబ్బంది సేవలందించారు.

# చిన్న పరిశ్రమలకు శరాఘాతం



భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఇ)లకు శరఘాతంగా మారాయి.యుఎస్ విధించిన 50 శాతం భారీ సుంకాలతో ఎంఎస్ఎంఇ ఎగుమతిదారులు తీవ్ర ఆందోళనకు గురి అవుతోన్నారు. ఇప్పటికే వేసిన సుంకానికి మరో 25 శాతం పెంచడంతో మొత్తం 50 శాతానికి చేరిన విషయం తెలిసిందే. ట్రంప్ చర్యలు అత్యంత షాకింగ్‌గా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఇఒ) పేర్కొంది. "ట్రంప్ చర్యలు భారత ఎగుమతులకు తీవ్రమైన ఎదురుదెబ్బ. యుఎస్ మార్కెట్‌కు వెళ్తున్న మన ఎగుమతులలో దాదాపు 55 శాతం నేరుగా ప్రభావితమవుతాయి. ఎగుమతిదారులపై ఖర్చు భారం పెరగనుంది. దీనివల్ల తక్కువ సుంకాలను ఎదుర్కొనే దేశాల ఎగుమతిదారులతో పోలిస్తే మన ఎగుమతిదారులు 30-35 శాతం పోటీతత్వ నష్టాన్ని చవి చూడాల్సి ఉంటుంది.' ఎఫ్ఐఇఒ డైరెక్టర్ జనరల్ అజరు సహారు తెలిపారు. అధిక టారిఫ్‌లు ముఖ్యంగా టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు (రొయ్యలు), లెదర్ రంగాలను తీవ్రంగా దెబ్బతీయనున్నాయి. ఆగస్టు 7 నుంచే తొలి దశ 25 శాతం సుంకాలు అమల్లోకి రావడంతో ఇప్పటికే అనేక ఆర్డర్లు నిలిచిపోయాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ కొత్త సుంకాలతో భారతీయ వస్తువులు అమెరికాలో అత్యధిక దిగుమతి సుంకం రేటును ఎదుర్కొంటున్నాయి. ఇది బ్రెజిల్‌తో సమానంగా ఉంది. "ఎంఎస్ఎంఇలు నడిపే అనేక రంగాలకు ఈ ఆకస్మిక వ్యయాలు, టారీఫ్‌ల పెరుగుదలను భరించడం సాధ్యం కాదు. లాభాలు ఇప్పటికే తక్కువగా ఉన్నాయి. ఈ అదనపు దెబ్బ వల్ల ఎగుమతిదారులు దీర్ఘకాల క్లయింట్‌లను కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ అధిక సుంకాలతో దేశీయ ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ మార్కెట్‌లను వెతుక్కోవాల్సి ఉంటుంది." అని అజరు సహారు పేర్కొన్నారు. యుఎస్ సుంకాలు సుమారు 47.6 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను నేరుగా ప్రభావితం చేస్తాయి. ఇది భారతదేశ ఎగుమతులలో 55 శాతానికి సమానం. అందులోనూ ఎంఎస్ఎంఇలపై అధిక ప్రభావం ఉండనుందని పరిశ్రమ వర్గాలు పేర్కొంటున్నాయి. అధిక టారీఫ్‌లు టెక్స్‌టైల్స్, మెరైన్ ఉత్పత్తులు, లెదర్ రంగాల్లోని లక్షలాది మంది ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపనుందని ఆ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. టెక్స్‌టైల్ తయారీలో 40 లక్షల మంది, దుస్తుల ఉత్పత్తిలో 1.11 కోట్ల మంది ఉపాధి పొందుతున్నారని అంచనా. ఈ సుంకాల వల్ల ఆర్డర్లు నిలిచిపోవడానికి తోడు టారిఫ్‌లు పెరగడం వల్ల ఎంఎస్ఎంఇలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొం టాయి. గత ఆర్థిక సంవత్సరం 2024-25లో 5.3 బిలియన్ డాలర్ల వస్త్రాలు, తోలు, పాదరక్షలకు సంబంధించి 1 బిలియన్ డాలర్ల విలువ చేసే ఎగుమతులు జరిగాయి. ఆయా రంగాల్లో యుఎస్ చర్యలతో భారత్‌లోని లక్షలాది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సుంకాలు తగ్గకపోతే భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఎఫ్ఐఇఒకు చెందిన ఓ ప్రతినిధి పేర్కొన్నారు. "అధిక సుంకాలు టెక్స్‌టైల్, దుస్తుల ఎగుమతి దారులకు భారీ ఎదురుదెబ్బ. అదే విధంగా వియత్నాం, బంగ్లాదేశ్‌లతో పోటీపడే సామర్థ్యాన్ని భారీగా బలహీన పర్చనుంది." అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ టెక్స్‌టైల్ ఇండిస్ట్రీ (సిఐటిఐ) ఛైర్మన్ రాకేష్ మెహ్రా పేర్కొన్నారు. దీనిపై తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని అన్నారు.

## అమెరికాలో భారత పచ్చళ్ళ వ్యాపారం విలువ రూ. 20 వేల కోట్లు

భారతదేశం సుగంధ ద్రవ్యాలకు పుట్టినిల్లు. భారత్ ప్రపంచంలో అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిదారుగా మాత్రమే కాకుండా, అతిపెద్ద ఎగుమతిదారుగా కూడా నిలుస్తోంది. భారతదేశం ప్రతియేటా సుమారు రూ. 20,000 కోట్ల విలువైన పచ్చళ్ళు, పాపడ్‌లు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలను విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ముఖ్యంగా కెనడా, యుకె, అమెరికాలో ఈ ఉత్పత్తులకు భారీగా డిమాండ్ ఉంది. 2023-24లో రూ. 36,958.80 కోట్ల విలువైన స్పైసెస్ ను ఎగుమతి చేయగా.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరునెలల్లోనే భారత్ రూ. 29,016 కోట్ల (ఖూవి 3.36 బిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను ఎగుమతి చేసి రికార్డ్ నెలకొల్పింది. 2027 నాటికి 10 బిలియన్ డాలర్ల ఎగుమతిని భారత్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. వీటిలో ఒక్క అమెరికానే రూ. 5,136 కోట్ల (ఖూవి 594.82 మిలియన్) విలువైన స్పైసెస్ ను దిగుమతి చేసుకోగా.. రూ. 2,766 కోట్ల (ఖూవి 320.36 మిలియన్) విలువైన సుగంధ ద్రవ్యాలను యూకే దిగుమతి చేసుకుంది. అమెరికాలో వీటి డిమాండ్ ప్రతియేటా 10% పెరుగుతోందని గణాంకాలు చెబుతున్నాయి. అమెరికా, కెనడా, యుకెలతో సహా అన్ని యూరప్ దేశాల్లో భారతీయ పచ్చళ్లకు, పాపడ్‌లకు డిమాండ్ ఎక్కువే. అక్కడి మార్టుల్లో ఇవి హాట్ కేకుల్లా అమ్ముడవుతాయి. చాలాసార్లు ఔట్ ఆఫ్ స్టాక్ బోర్డులు కూడా దర్శనం ఇస్తాయి. అయితే ఇందుకు గల ప్రధాన కారణం భారత్ నుంచి విదేశాలకు పెరుగుతున్న భారీ వలసలు అంటున్నారు నిపుణులు. అలాగే విదేశీయుల్లో భారతీయ రుచుల పట్ల ఆసక్తి, ఆరోగ్యకరమైన సేంద్రీయ ఆహార ఉత్పత్తుల పట్ల పెరుగుతున్న ఆదరణ కూడా కారణమే అంటున్నారు. ఉదాహరణకు కెనడాలో భారతీయ రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలో మామిడి, నిమ్మ వంటి పచ్చళ్ళు, భారత్ నుంచి ఎగుమతయ్యే బియ్యం, పాపడ్‌లకు గిరాకీ ఎక్కువగా ఉంది. అలాగే యుకెలో కూడా పచ్చళ్ళు, పాపడ్‌లు బ్రిటిష్-ఇండియన్



వంటకాలలో ప్రధాన భాగంగా మారాయి. భారత్ తన నిర్దిష్ట లక్ష్యాన్ని చేరాలంటే ఈ రంగంలో ఎదురయ్యే సవాళ్లు, అంతర్జాతీయ ఆహార భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఎగుమతులు ఉండటం, మార్కెట్ అడ్డంకులను అధిగమించాల్సిన అవసరం ఇంకా ఉన్నట్టు తెలుస్తోంది.

# చరిత్ర సృష్టించిన న్యూజిలాండ్..

# ప్రపంచంలోనే తొలి జట్టుగా రికార్డు

జింబాబ్వే పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ క్రికెట్ జట్టు పసికూనకు చుక్కలు చూపిస్తోంది. తొలి టెస్టులో ఆతిథ్య జింబాబ్వేను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసిన కివీస్ టీమ్.. రెండో టెస్టులోనూ అదరగొడుతోంది. శుక్రవారం నాటి రెండో రోజు ఆట ముగిసే సరికి ఏకంగా 476 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**125 పరుగులకే ఆలౌట్**

కాగా బులవాయో వేదికగా గురువారం మొదలైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన జింబాబ్వే తొలుత బ్యాటింగ్ చేసింది. కివీస్ బౌలర్లు ఆకాశమే హద్దుగా విజృంభించడంతో 125 పరుగులకే కుప్పకూలింది. జింబాబ్వే బ్యాటర్లలో ఓపెనర్ బ్రెండన్ టేలర్ (44), వికెట్ కీపర్ బ్యాటర్ టఫాజ్వ త్సింగా (33 నాటౌట్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. మిగిలిన వారిలో నిక్ వెల్చ్ (11), సీన్ విలియమ్స్ (11) మాత్రమే పది పరుగుల స్కోరు దాటాడు. కివీస్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ ఐదు వికెట్లతో చెలరేగగా.. జకారీ ఫౌల్క్స్ నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. మాథ్యూ ఫిషర్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం తమ తొలి ఇన్నింగ్స్ మొదలుపెట్టిన న్యూజిలాండ్ భారీ స్కోరు దిశగా



పయనిస్తోంది.

**కాన్వే, రచిన్, నికోల్స్ భారీ శతకాలు**

ఓపెనర్లలో డెవాన్ కాన్వే (245 బంతుల్లో 153) శతక్కొట్టగా.. విల్ యంగ్ (%ఔఅశ్రీశ్రీ౼శీబఅస్త్ర%) హాఫ్ సెంచరీ (74)తో రాణించాడు. నైట్ వాచ్‌మన్‌గా వచ్చిన బౌలర్ జేకబ్ డఫీ మాత్రం 36 పరుగులే చేయగలిగాడు. అయితే, హెన్రీ నికోల్స్, రచిన్ రవీంద్ర కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. రచిన్ కేవలం 139 బంతుల్లోనే 165 పరుగులతో అజేయంగా ఉండగా.. నికోల్స్ 245 బంతుల్లో 150 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫలితంగా రెండో రోజు ఆట పూర్తయ్యేసరికి 130 ఓవర్లలో న్యూజిలాండ్ కేవలం? మూడు వికెట్ల నష్టానికి 601 పరుగుల భారీ స్కోరు సాధించింది. జింబాబ్వే కంటే తొలి ఇన్నింగ్స్‌లో 476 పరుగుల ఆధిక్యంలో నిలిచింది.

**ప్రపంచంలోనే తొలి జట్టుగా**

కాన్వే, నికోల్స్, రచిన్‌ల భారీ సెంచరీల కారణంగానే ఇది సాధ్యమైంది. ఈ క్రమంలోనే న్యూజిలాండ్ క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర లిఖించింది. విదేశీ గడ్డ మీద ఓ టెస్టు మ్యాచ్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు ఆటగాళ్లు 150కి పైగా వ్యక్తిగత స్కోర్లు సాధించడం ఇదే తొలిసారి. తద్వారా ప్రపంచంలో ఈ ఘనత సాధించిన మొదటి జట్టుగా కివీస్ అవతరించింది. ఇక ఓవరాల్‌గా ఈ జాబితాలో ఇంగ్లండ్ (1938లో ఓవల్ వేదికగా ఆస్ట్రేలియా మీద మూడు 150o స్కోర్లు), టీమిండియా (శ్రీలంక మీద కాన్పూర్‌లో మూడు 150o స్కోర్లు) న్యూజిలాండ్ కంటే ముందు వరుసలో ఉన్నాయి.

## ఆకాశ్‌దీప్‌ను నిషేధించాలి.. బెన్ డకెట్ కోచ్ డిమాండ్..!

భారత్-ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ ముగిసింది. కానీ, చివరి టెస్ట్ వివాదం ఇప్పట్లో ముగిసేలా కనిపించడం లేదు. సిరీస్ 2-2 తేడాతో డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ సమయంలో మైదానంలో ఆటగాళ్ల మధ్య చాలా విభేదాలు కనిపించాయి. అయితే, కెన్నింగ్టన్ ఓవల్‌లో జరిగిన ఐదవ మ్యాచ్‌లో జరిగిన ఘటనపై ఇంకా చర్చ సాగుతూనే ఉన్నది. ఇది టీమిండియా బౌలర్ ఆకాశ్ దీప్‌కు సంబంధించింది. అయితే, ఇందులో ఫాస్ట్ బౌలర్ తప్పేం లేకపోయినా ఇంగ్లిష్ ప్లేయర్ బెన్ డకెట్ కోచ్ ఆకాశ్ దీప్‌ను నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో డకెట్‌ను ఆకాశ్ దీప్ అవుట్ చేశాడు. ఆ తర్వాత పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో ఆకాశ్ దీప్ డకెట్ భుజంపై చేసి వేసి మాట్లాడడం కనిపించింది. ఈ సమయంలో ఆకాశ్ దీప్ నవ్వుతూ ఏదో చెప్పాడు. ఇద్దరూ మంచి స్నేహితుల్లా కనిపించారు. ఈ సిరీస్‌లో డకెట్‌ను



ఆకాశ్‌దీప్ పలుసార్లు అవుట్ చేశాడు. పెవిలియన్‌కు వెళ్తున్న సమయంలో డకెట్ వద్దకు చేరుకోవడంతో కేఎల్ రాహుల్ ఆకాశ్ను దూరం తీసుకువెళ్లాడు. సిరీస్ ముగిసిపోయినా ఇందుకు సంబంధించి వివాదం కొనసాగుతున్నది. పలువురు క్రికెట్ పండితులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆకాశ్‌దీప్ అలా చేసి ఉండకూడదని పేర్కొంటున్నారు. అయితే, బ్యాట్స్‌మెన్ అవుట్ అయినప్పుడు చాలా కోపంగా ఉంటారని పేర్కొంటున్నారు. ఆకాశ్‌పై ఐసీసీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తాజాగా డకెట్ వ్యక్తిగత కోచ్ జేమ్స్ నాట్ మాత్రం కొన్ని మ్యాచుల నుంచి నిషేధించాలని టైమ్స్ ఆఫ్ ఇండియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐసీసీని డిమాండ్ చేశారు. ఇదంతా సిరీస్‌లో భాగమైనా.. యువ ఆటగాళ్లు ఇలాంటి వాటి నుంచి ప్రేరణ పొందకుండా ఉండేందుకు ఆకాశ్‌దీప్‌పై నిషేధం విధించాలని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఈ సిరీస్‌లో డకెట్ 51.33 సగటుతో 462 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 82.94గా ఉన్నది. డకెట్ చాలా ప్రశాంతమైన బ్యాట్స్‌మెన్ అని.. చాలాపోటీతత్వం అతనిలో ఉందని నాట్ తెలిపారు.

## టైలరింగ్ ట్రైనింగ్ ధ్రువపత్రాలు పంపిణి




**రేణిగుంట, చిత్తూరు ఎక్సప్రెస్, ఆగష్టు09:** ఏకం యూఎస్ఏ వారి ఆర్థిక సహకారంతో సోషల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రేణిగుంట మండలం పద్మానగర్‌లో ఉన్న 25 మంది మహిళలకి 3 నెలలు పాటు టైలరింగ్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.శిక్షణా పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు పంపిణి కార్యక్రమం ఎర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా ఏకం యూఎస్ఏ వాలంటీర్ శ్రీమతి శ్రీలోచన, శ్రీ విభూవర్ధన్, చిన్నారి దివిజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి ఏకం యూఎస్ఏ వాలెంటీర్ శ్రీలోచన మాట్లాడుతూ ప్రతి మహిళా కూడా ఆర్థికంగా ఎదగాలి అనే ఉద్దేశంతో ఈ ట్రైనింగ్ సిర్డ్స్ సంస్థ ద్వారా ఎర్పాటు చేయడం జరిగింది. మహిళలు అందరూ కూడా ఆర్థికంగా ఉన్నపుడే ఆ కుటుంబం కూడా అభిరుద్ది చెందుతుంది అని తెలిపారు.ఈ సంవత్సరం మరింత మందికి శిక్షణా ఇస్తాము అని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో కుమారి డివిజ మాట్లాడుతూ ఏకం యూఎస్ఏలో మహిళలు అందరూ ఎదో ఒక్క పని చేసి దాని ద్వారా వచ్చిన ఆదాయంను పేద మహిళల కోసం ఖర్చు పెడుతుంది అని తెలుపుతూ మహిళలు అందరూ కూడా ఈ శిక్షణను పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థ ప్రధాన కార్యదర్శి మరుపూరి హేమశేఖర్ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కోసం ఈ శిక్షణా ఎర్పాటు చేయడం జరిగింది అని ఏకం యూఎస్ఏ వారి సహకారంతో మున్ముందు మరింత మంది మహిళలకు శిక్షణలు సిర్డ్స్ సంస్థ ద్వారా ఇస్తాము అని తెలిపారు. ఏకం యూఎస్ఏ వాలంటీర్ శ్రీలోచన శిక్షణా పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం మహిళలు అందరూ శ్రీలోచన సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిర్డ్స్ సంస్థకో ఆర్డినేటర్ తేజోవతి, హరిబాబు, శిక్షకురాలు మంజుల మరియు మహిళలు పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డికి బెయిల్ రావాలని రాజనాల బండపై పూజలు

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 09:** రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరు, కావాలని కోరుతూ సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ పై వైకాపా ఆధ్వర్యంలో విశేష పూజలు 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు మండల అధ్యక్షుడు నాగభూషణం రెడ్డిలు మాట్లాడుతూ లిక్కర్ స్కామ్ లో ఎలాంటి సంబంధం లేకపోయినప్పటికీ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. కాబట్టి మిథున్ రెడ్డి కి వెంటనే బెయిల్ మంజూరు కావాలని భగవంతున్నీ వేడుకున్నట్లు వారు వివరించారు. అనంతరం ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ ,జంగాలపల్లి రమణ, శ్రీరాములు, శ్రీనివాసులు, అనుప్రియ, హరీ ష్,రాయల్ మిద్దిన్టి శంకర్ నారాయణ, ఓబుల్ రెడ్డి,వెంకటేష్ రాజు, విశ్రాంత ఎంపీడీవో ముని కృష్ణయ్య, ఓబులేసు, మండలంలోని వైసిపినాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143